

ఇక రంచన్ గా జీతాలు


# జర్నలిస్ట్ వార్త

TELTEL/2023/87607

అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 334 బుధవారం 28 ఆగష్టు 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts





2లో

## 'రైతు గుర్తింపు ఐడీ' తప్పనిసరి

గుర్తింపు ఐడీ పొందిన రైతుల పేర్లు మాత్రమే పీఎం కిసాన్ సమ్మాన్ స్కీమ్‌లో నమోదు

కీలక నిర్ణయం తీసుకున్న కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ

10 రాష్ట్రాల్లో అమలవుతున్న నూతన విధానం

# అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం



2లో.

బిల్లుకు ఆమోద ముద్ర వేసిన గవర్నర్

- సత్వరం చట్టం అమలకు చర్యలు తీసుకుంటాం

తెలంగాణరెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

'భూ భారతి-2024' చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో ఇది చట్టరూపం దాల్చింది. గవర్నర్ ఆమోదం తెలపటంతో వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు.

## 13 నుంచి సిఎం రేవంత్ విదేశీ పర్యటన

అనుమతించిన ఎసిబి కోర్టు



హైదరాబాద్,జనవరి09(జర్నలిస్ట్ వార్త): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు తెలంగాణ ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. జనవరి 13 నుంచి 23 వరకు విదేశీ పర్యటనకు వెళ్లేందుకు కోర్టు అనుమతించింది. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి తన పాస్‌పోర్టును కోర్టుకు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కోర్టును అభ్యర్థించారు. బ్రిస్బేన్, దావోస్, ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్ పర్యటనలకు వెళ్లాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఇందుకోసం ఆరు నెలల పాటు తన పాస్‌పోర్టు ఇవ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి అభ్యర్థనను అంగీకరించిన న్యాయస్థానం.. జులై 6లోగా పాస్‌పోర్టును తిరిగి అప్పగించాలని ఆదేశించింది.

## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ ముగ్గురు నక్సల్స్ హతం

సుక్మా, బీజాపూర్ జిల్లాల అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు

ఉదయం మొదలైన ఎన్‌కౌంటర్

ఇంకా కొనసాగుతోందని అధికారుల వెల్లడి



2లో

## నిధుల దుర్వినియోగంతో బాధ్యులెవరు ?

ఆరున్నర గంటలపాటు విచారించిన ఎసిబి

కెటిఆర్‌తోపాటు న్యాయవాది రామచంద్రరావుకు అనుమతి

దానకిషోర్, అర్వింద్‌కుమార్ స్టేట్‌మెంట్స్ ఆధారంగావిచారణ

పలు కీలకాంశాలపై వివరణ కోరిన ఎసిబి

2లో.



హైదరాబాద్ : ఫార్ము లా ఈ కార్ రేసింగ్ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ఎసిబి విచారణకు హాజరయ్యారు. గురువారం ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి కెటిఆర్ ఎసిబి కార్యాలయానికి చేరుకున్నారు. ఆ తరువాత ఎసిబి విచారణ ప్రారంభమైంది. కెటిఆర్‌తో పాటు న్యాయవాది రామచంద్రరావు ఎసిబి కార్యాలయంలోనికి అనుమతించారు. హైకోర్టు ఆదేశాల మేరకు విచారణ గదిలో కెటిఆర్‌ను, న్యాయవాదిని లైబ్రరీలో కూర్చోబెట్టేందుకు ఎసిబి ఏర్పాట్లు చేసింది. దాదాపు ఆరున్నర గంటల పాటు ఎసిబి అధికారులు కెటిఆర్‌ను ప్రశ్నించారు. సాయంత్రం 5.15 గంటల సమయంలో కెటిఆర్ ఎ సిబి కార్యాలయం నుంచి బయటకు వ చ్చారు. ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరు కావాలని ఎసిబి అధికారులు కెటిఆర్‌కు సూచించారు.

# బాధ్యులపై వేటు...

తిరుపతి మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల సాయం... కాంట్రాక్టు ఉద్యోగాలు: సీఎం చంద్రబాబు

ఘటనపై ఆరా.. క్షతగాత్రులకు పరామర్శ

బాధ్యత సక్రమంగా నెరవేర్చరా? : చంద్రబాబు

డిఎస్పీ రమణకుమార్...

గోశాల డైరెక్టర్ హరనాథ్‌రెడ్డిలపై వేటు

ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి,

సీఎస్‌వో శ్రీధర్‌ల బదిలీ

2లో



## ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ



భువనేశ్వర్,,జనవరి09(జర్నలిస్ట్ వార్త): విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ చేశారు. ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. విదేశాంగ శాఖ ప్రకారం.. రైలు టూరుకు చెందిన అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆయా దేశాల నుంచి ఇండియాకు వచ్చే ప్రవాసీల రిటర్న్ విమాన ఖర్చులో 90 శాతం కూడా ప్రభుత్వమే పెట్టుకోనున్నది. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హోటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.



## నేడు కలెక్టర్లతో సిఎం భేటీ

హైదరాబాద్ :జనవరి09(జర్నలిస్ట్ వార్త): నేడు మ ధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కలెక్టర్లతో సి ఎం రేవంత్‌రెడ్డి కీలక సమావేశం నిర్వహించనున్నారు. సచివాలయంలో జరిగే అన్ని జిల్లాల కలెక్టర్లతో మీటింగ్‌లో సిఎం పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నారు. కా గా, త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లోకి ప్రభుత్వ పథకాల గురించి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు నా యకులు, కార్యకర్తలు, అధికారులు పలు కార్యక్రమాలు చేపట్టాలని ఇదివరకే సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ క్రమంలోనే అన్ని జిల్లాల్లో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధితో పాటు ఇంకా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలన్న అంశాలపై నేడు సిఎం కలెక్టర్లకు దిశానిర్ధేశం చేయనున్నారు.

# బాధ్యులపై వేటు...





తిరుపతిజనవరి09(జర్నలిస్ట్ వార్త):
తిరుపతి తొక్కిసలాట ఘటనకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై తితిదే పరిపాలన భవనంలో సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడారు. 'డీఎస్పీ రమణ కుమార్ బాధ్యత లేకుండా పనిచేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన రమణ కుమార్, గోశాల డైరెక్టర్ హరనాథ్‌రెడ్డిని సస్పెండ్ చేశాం. ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీఎస్‌వో శ్రీధర్‌ను తక్షణమే బదిలీ చేస్తున్నాం. ఘటనపై న్యాయ విచారణ జరిపిస్తాం అని ప్రకటించారు. తితిదే ద్వారా మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తాం. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇస్తాం. తిమ్మక్క, ఈశ్వరమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. వారికి రూ.5 లక్షల చొప్పున సాయం చేస్తాం. గాయపడిన 33 మందికి ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున పరిహారం అందిస్తాం. బాధలో ఉన్నప్పటికీ స్వామివారి దర్శనం చేసుకోవాలనే సంకల్పం వారిలో ఉంది. 35 మందికి శుక్రవారం వైకుంఠ ద్వార దర్శనం చేయిస్తాం' అని చంద్రబాబు తెలిపారు. ఇకపోతే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి టోకెన్ల జారీ కౌంటర్ల వద్ద జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది.. ఈ ఘటనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీర్ణించుకోలేకపోతున్నారు.. ఘటనపై ఆరా తీసినప్పటి నుంచి సమీక్ష సమావేశం వరకు అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడుతూనే ఉన్నారు.. టోకెన్ల కోసం వచ్చి తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం.. ఇంకా కొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుండగా.. బాధితులను పరామర్శించిన సీఎం చంద్రబాబు.. ఆ తర్వాత టీటీడీ పరిపాలన భవనంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. తొక్కిసలాట ఘటనతో పాటు రేపటి వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై కూడా చర్చించినట్టుగా తెలుస్తుండగా.. ఈ సమావేశంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈవో వెంకన్న చౌదరీ, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరులు, ఎస్పీ సుబ్బారాయుడు, మంత్రులు సత్యకూమార్, నిమ్మల, ఇతర అధికారులు పాల్గొన్నారు.. తొక్కిసలాట సహా జరిగిన ఘటనలపై 40 నిమిషాలకుపైగా చర్చించారు..
అయితే, టీటీడీ ఉన్నాధికారుల తీరుపై చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు .. సమీక్షలో టీటీడీ ఈవోపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.. అజాగ్రత్తగా ఉండడం వల్లే ఇంతటి దుర్ఘటన జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు.. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)ని ప్రక్షాళన చేస్తానన్న నమ్మకంతోనే ప్రజలు మాకు ఓట్లు వేశారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయబోమన్నారు.. అసలు దర్శన టోకన్ల కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఎందుకు పెట్టలేదు..? అని సమావేశంలో నిలదీశారు.. మరోసారి ఇలాంటి ఘటనలు జరిగితే ఏ మాత్రం సహించేది లేదని వార్నింగ్ ఇచ్చారు.

# 'రైతు గుర్తింపు ఐడీ' తప్పనిసరి

జనవరి09(జర్నలిస్ట్ వార్త):
'పీఎం కిసాన్ సమ్మాన్' పథకం కింద దేశవ్యాప్తంగా రైతన్నలకు కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం అందజేస్తున్న విషయం తెలిసిందే. ఇకపై ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే నూతన లబ్ధిదారులు 'రైతు గుర్తింపు ఐడీ'ని పొందడం తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రైతు గుర్తింపు ఐడీ పొందిన లబ్ధిదారుల పేర్లను మాత్రమే స్కీమ్‌లో నమోదు చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ నిర్ణయించింది.
పీఎం కిసాన్ సమ్మాన్ పథకానికి నెలకు సగటున 2 లక్షల దరఖాస్తులు వస్తున్న నేపథ్యంలో కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. రైతు గుర్తింపు ఐడీ ఉంటే దరఖాస్తు చేసుకున్న రైతుకు సొంత భూమి ఉందా? లేదా? అనేది తెలుస్తుందని, పథకానికి దరఖాస్తు చేసుకోవడం కూడా సులభంగా మారిపోతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కోసం 'ఫార్మర్స్ రిజిస్ట్రీ'లో పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, దరఖాస్తు ఫామ్‌లో రైతు గుర్తింపు ఐడీని ఇవ్వాల్సి ఉంటుందని ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు. కొత్త లబ్ధిదారులకు తప్పనిసరి అయిన ఈ విధానం ఇప్పటికే 10 రాష్ట్రాల్లో 2025 జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చిందని తెలిపారు. మిగతా రాష్ట్రాల్లో కూడా తప్పనిసరి చేస్తూ సమాచారం ఇచ్చామని పేర్కొన్నారు.నిజమైన రైతుల గుర్తింపు, మరిన్ని రైతు సంక్షేమ పథకాలను వర్తింపజేసేందుకు గుర్తింపు ఐడీ చాలా ముఖ్యమని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. కాగా, రైతు గుర్తింపు కార్డుపై రైతు పేరుతో పాటు భూమి ఎవరిది? ఆ భూమిలో పండిస్తున్న పంట ఏమిటి? రైతు పొందుతున్న సంక్షేమ పథకాల వివరాలు ఉంటాయి
.

# అధికారులు చేసిన తప్పులకు మేం తిట్లు తింటున్నాం

## : తిరుపతిలో పవన్ కల్యాణ్

తిరుపతిజనవరి09(జర్నలిస్ట్ వార్త):



తిరుపతిలోని బైరాగిపట్టెడ, విష్ణునివాసం వద్ద వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల పంపిణీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అధికారులు చేసిన తప్పులకు తాము తిట్లు తినాల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తులు చేసిన తప్పులు ప్రభుత్వాలపై పడుతున్నాయని... తిరుపతి తొక్కిసలాట ఘటనకు టీటీడీ ఈవో, టీటీడీ అదనపు ఈవో, ఘటన స్థలి వద్ద ఉన్న పోలీసులు బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. ఘటన స్థలం వద్ద టీటీడీ సిబ్బంది ఉన్నారు, పోలీసులు ఉన్నారు... అంతమంది ఉండి కూడా ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం కలచివేస్తోందని అన్నారు. టీటీడీ ఇకనైనా వీఐపీల గురించి కాకుండా, సామాన్య భక్తులపై దృష్టి పెట్టాలని పవన్ కల్యాణ్ హితవు పలికారు. మృతుల కుటుంబాల వద్దకు వెళ్లి టీటీడీ సభ్యులు క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఏదేమైనా గానీ, తిరుపతిలో తప్పు జరిగిందని, అందుకు గాను మృతుల కుటుంబాలకు, గాయపడినవారికి, శ్రీవారి భక్తులకు, హైందవ ధర్మాన్ని నమ్మిన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెబుతోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఇవాళ పవన్ కల్యాణ్ తిరుపతిలో తొక్కిసలాట జరిగిన పద్మావతి పార్కును పరిశీలించారు. స్విమ్స్ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కాగా, ఈ ఘటనపై పలు అనుమానాలు కూడా కలుగుతున్నాయని, పోలీసుల్లో ఎవరైనా కావాలనే ఇలా చేశారా? అని సందేహంగా ఉందని అన్నారు. పోలీసుల అలసత్వంపై ముఖ్యమంత్రికి, రాష్ట్ర డీజీపీకి వివరిస్తానని తెలిపారు. తిరుపతిలో భారీ ఎత్తున వచ్చిన భక్తులను నియంత్రించే విధానం సరిగాలేదని, తొక్కిసలాట వంటి ఘటనలు జరిగినప్పుడు సహాయక చర్యలు ఎలా చేపట్టాలన్న దానికి కూడా సరైన ప్రణాళిక లేదని పవన్ విమర్శించారు.

# అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

హైదరాబాద్,జనవరి09(జర్నలిస్ట్ వార్త):
గవర్నర్ ఆమోదించిన భూ భారతి చట్టం బిల్లు కాపీని సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి పొంగులేటికి అందజేశారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. చరిత్రాత్మక భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదించడంతో వీలైనంత త్వరగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ చట్టాన్ని రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం డిసెంబర్ 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. ఈరోజు భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది. ఆర్వోఆర్ - 2020 వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కొందరికి సేవ చేయడానికి మాత్రమే పరిమితమైన రెవెన్యూ సేవలను అందరికీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగా... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి భూభారతి పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. ర్వోఆర్-2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ.. ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమల్లోకి రానుంది. గత ఏడాది డిసెంబర్ 18న భూభారతి చట్టం బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. అదే నెల 20, 21 తేదీల్లో శాసనసభ, మండలి ఆమోదం తెలిపింది. ఆపై గర్నవర్‌కు ఈ బిల్లును పంపగా.. ఈరోజు భూభారతికి ఆమోదం తెలిపారు గవర్నర్. భూభారతితో రైతులకు ప్రయోజనం చూకూరుతుందని ఇది వరకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు విస్తరించడానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గ్రామాలలో రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని, ఇప్పటికే కసరత్తు కొలిక్కి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆలోచనల కు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని.. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ప్రత్యేక వెబ్‌సైట్‌ను మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన 95శాతం పూర్తయిందని మంత్రి తెలిపారు. జీహెచ్‌ఎంసీలో 88శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి అయ్యిందని వివరించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్,: ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సుక్మా జిల్లాలో బీజాపూర్ సరిహద్దు వద్ద భద్రతా బలగాలు, నక్సలైట్ల కు మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. భద్రతా సిబ్బంది గురువారం ఉదయం సుక్మా-బీజాపూర్ సరిహద్దులోని అటవీప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. కాగా, మూడు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడిన విషయం తెలిసిందే. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. ఈ దుశ్చర్యలో 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి.

# మూసీలో మట్టిపోసిన సంస్థలపై సీరియస్

జనవరి09(జర్నలిస్ట్ వార్త):



నగర శివారు లోని గండిపేట కు చేరువలోని నార్సింగి ప్రాం తంలో మూసీ నదిలోకి మట్టి పోసిన రాజపుష్ప నిర్మాణ సం స్థపై హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ సీరియస్ అయ్యారు. ఆ సంస్థలకు నోటీసులు జారీచేసినట్టు అధికారులు తెలిపా రు. అనంతరం మూసీలో పోసిన మట్టిని సద రు నిర్మాణ సంస్థ తొలగించినట్టు అధికారులు వెల్ల డించారు. మూసీ నదిలో మట్టిపోసి కబ్జా చేస్తు న్నారనేది స్థానికుల నుంచి అందిన ఫిర్యా దు లపై గత రెండు వారాల క్రితం హైడ్రా కమి షనర్ రంగనాథ్ నేరుగా ఆ ప్రాంతానికి చేర కుని క్షేత్ర స్థాయిలో మూసీనదిని, అక్కడ పోషి న మట్టిని పరిశీలించారు. మూసీనదిలోకి ని ర్మాణ సంస్థ జరగడంతో పాటు నదిని పూడ్చే క్రమంలో నింపిన మట్టిని వెంటనే తొల గిం చా లని రాజపుష్ప నిర్మాణ సంస్థను ఆదేశించారు. ఈ మేరకు మూసీకి హద్దులు నిర్ధారించాలని మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులను కమిషనర్ కోరారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు,మున్సిపాలిటీ అధికారులకు కూడా హైడ్రా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. నది 40 అడుగుల లోపలికి, 30 అడుగుల ఎత్తులో పోసిన మట్టిని రాజపుష్ప తొలగించింది. కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం మూసీ ప్రాంతాన్ని పరిశీలించారు. మట్టిని తొలగించడాన్ని పరిశీలించిన కమిషనర్ సదరు అధికారులను అభినందించారు. మూసీలో మట్టిపొస్తున్నందుకు గతంలో కేసులు బుక్ అయిన విషయం విధితమే. హైడ్రా నిరంతరం ఫాలో అప్ చేయడంతో మట్టి పోసిన సంస్థలకు చెందిన వారే తొలగించారు. ఆ చేరువులో మట్టి పోసిన ఆదిత్య నిర్మాణ సంస్థ కూడా వారం పదిరోజుల్లో పోసిన మట్టిని తొలగిస్తామని హైడ్రా అధికారులకు హామీనిచ్చింది. ఆ తర్వాత నెక్నంపూర్ చెరువులోకి జరిగి నిర్మించిన షెడ్డులను పూజ హెూమ్స్ తొలగించింది. మట్టిని కూడా వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొల్లవారి కుంట గురించి కమిషనర్ ఏవీ రంగనాథ్ గారు వాకబు చేశారు. మొత్తం 18 ఎకరాల చెరువు ప్రాంతంలో లే ఔట్ రావడాన్ని తీవ్రంగా పరిగణించారు. వెంటనే పూర్తి వివరాలు సమర్పించాలని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచించారు.

# నిధుల దుర్వినియోగంతో బాధ్యులెవరు ?

కేసు దర్యాప్తు అధికారి డిఎస్‌పి మజీద్ ఖాన్ కెటిఆర్ ను విచారించగా, ఎసిబి జాయింట్ డై రెక్టర్ రితిరాజ్ విచారణను పర్యవేక్షించారు. ఈ విచారణను వేరే గదిలో నుం చి కెటిఆర్ న్యాయవాది రామచంద్రరా వు చూసేలా ఏర్పాట్లు చేశారు. ఫార్ము లా ఈ రేసు కేసులో కెటిఆర్‌పై అనేక ఆరోపణలు రాగా, అవి నిరూపించడానికి ఎసిబి అధికారులు విచారణ చేపట్టారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ ప్రా జెక్టులో నియమాలను ఉల్లంఘించి రూ.55 కోట్లు ఎఫ్ఇఒకు బదిలీ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి.గత కొన్ని రోజులుగా ఈ కేసు చుట్టూ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. విచారణ సందర్భంగా మధ్యాహ్నం 1. 30 గంటలకు ఎసిబి అధికారులు లం చ్ బ్రేక్ ఇచ్చారు. లంచ్ తర్వాత తిరిగి విచారణ ప్రారంభమైంది. లంచ్ బ్రేక్ వరకు మూడు గంటల పాటు కెటిఆర్ ఎసిబి అధికారులు విచారించారు. ఫార్ములా ఈ- కార్ రేస్లో జరిగిన నగదు చెల్లింపులపై కెటిఆర్ మధ్యాహ్నం వరకు ఎసిబి 15 ప్రశ్నలు అడిగినట్లు సమాచారం.విచారణ సందర్భంగా ఎసిబి అధికారులు పలు కీలక ప్రశ్నలను కెటిఆర్ ముందు ఉంచినట్లు తెలిసింది. పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, సీనియర్ ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఎసిబి అధికారులు కెటిఆర్‌ను విచారించినట్లు సమాచారం. హెచ్ఎండీఏ నిధుల దుర్వినియోగంపైనే వరుసగా ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. ఫార్ములా ఈ రేసులో రూ.55 కోట్లు విదేశీ కంపెనీకి మళ్లింపుపై కెటిఆర్‌ను అధికారులు ప్రశ్నించారు. ఆ నిధులను ఎందుకు మళ్లించారు.. నిబంధనలు పాటించారా.. నిధుల మళ్లింపుకు ఆర్థిక శాఖ అనుమతి ఉందా.. ఫార్ములా ఈ రేసులో రూ. 55 కోట్లు విదేశీ కంపెనీకి ఎందుకు చెల్లించారు..ఇది నిబంధనలకు విరుద్ధమని మీకు తెలియదా..? ఆర్‌బిఐ అనుమతి ఎందుకు తీసుకోలేదు%ె%కేబినెట్ ఆమోదం లేకుండానే నిధులు ఎందుకు మళ్లించారు..?..ఆర్థిక శాఖ అనుమతి అవసరం లేదనుకున్నారా..అగ్రిమెంట్లు, చెల్లింపులన్నీ మీ ఆధ్వర్యంలోనే జరిగాయా..? %ె%మీ ఆదేశాల మేరకే నగదు బదిలీ చేశామని అధికారులు చెపుతున్నారని, దానికి మీ సమాధానం ఏంటి..? అంటూ ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది.
ఫార్ములా ఈ- కార్ రేస్ కేసు విచారణ సందర్భంగా ఎసిబి అధికారులు పలు కీలక అంశాలపై కెటిఆర్‌ను ప్రశ్నించినట్లు సమాచారం. ఈ కార్ రేసు నిర్వహణలో మీ పాత్ర ఏంటి..? ఆర్గనైజర్లకు నగదు చెల్లింపులు మీ ఆధ్వర్యంలోనే జరిగాయా..? ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో చెల్లింపులు ఎందుకు చేశారు..? నగదు చెల్లింపుల్లో క్యాబినెట్ అభిప్రాయం ఎందుకు తీసుకోలేదు..? హెచ్ఎండీఏ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌కు తెలిసే చెల్లింపులు జరిగాయా..? పౌండ్స్ రూపంలో ఇండియన్ కరెన్సీ విదేశీ అకౌంట్స్‌కు చెల్లించినపుడు ఆర్‌బిఐ అనుమతి లేదు.. అసలు అనుమతులు తీసుకోవాల్సిన బాధ్యత ఎవరిది..? మీరు సక్సెస్ ఫుల్ ఈవెంట్‌గా భావిస్తున్న ఈ కార్ రేస్‌లో ప్రమోటర్స్ ఎందుకు వెనక్కి తగ్గారు..? అని కెటిఆర్‌ను ఎసిబి అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. అసలు హైదరాబాద్‌లో ఫార్ములా రేస్ ప్రతిపాదన ఎవరిది ..? ఈ ప్రతిపాదనను ఎవరు ఆమోదించారు%ె%హైదరాబాద్‌లోనే ఈ ఫార్ములా రేస్‌ను ఎందుకు నిర్వహించాలనుకున్నారు..?%ె%రేస్ నిర్వహించడం వలన ప్రభుత్వానికి ఏమైనా ప్రయోజనం లభించిందా..ఎఫ్ఈవో కంపనీకే ఎందుకు ఈ రేస్ నిర్వహణ బాధ్యతలు ఇచ్చారు%ె%నగదు బదిలీ చేస్తే ఇబ్బందులు వస్తాయని అధికారులు హెచ్చరించారా%ె%నగదు బదిలీ అనే అంశం నిబంధనలకు విరుద్ధం అనేది అధికారులు మీ దృష్టికి తీసుకొచ్చారా%ె% నిబంధనలు పట్టుంచుకోకుండా 55 కోట్లు నగదు ఎందుకు బదిలీ చేయాల్సి వచ్చింది%ె%నగదు బదిలీ చేసే సమయంలో నిబంధనలు పట్టించుకోవద్దని మీరే చెప్పారా..అరవింద్ కుమార్ మాత్రం మీ ఆదేశాలతో నగదు బదిలీ చేశామని వాంగ్మూలం ఇచ్చారు%ె% దీనికి మీ సమాధానం ఏంటి%ె%గ్రీన్ కో కంపనీ స్పాన్సర్‌షిప్ నుంచి వైదొలిగింది..స్పాన్సర్ షిప్‌లో ఉన్న కంపనీ మీకు ఎలక్టోరల్ బాండ్లు ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది..ఈ స్పాన్సర్ షిప్ ద్వారా ఆ కంపినీకి ప్రయోజనం చేకూరిందా..? అంటూ ఎసిబి ప్రశ్నల వర్షం కురిపించినట్లు సమాచారం. మీపై మోపిన అభియోగాలపై మీరు ఏమి చెప్పాలనుకుంటున్నారు..? నగదు బదిలీ అంశం కేబినెట్ దృష్టికి ఎందుకు తీసుకెళ్లలేదు..? కేబినెట్ నుంచి అనుమతులు లేకుండా ఎలా బదిలీ చేస్తారు%ె? ా%బదిలీ అయిన నగదు తిరిగి హెచ్ఎండిఎ ఖాతాకు వచ్చిందా లేదా%ె%? మీకు సమాచారం ఏమైనా ఉందా ..? అంటూ వరుసగా ఎసిబి అధికారులు ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది.

## రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**





వరంగల్/జనవరి 9,(జర్నలిస్ట్ వార్త): రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని, రోడ్డు భద్రతా మాసోత్సవాల కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లో రోడ్డుభద్రత మహోత్సవాల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1 నుండి 31 వరకు రోడ్డు భద్రతా మాస ఉత్సవాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు జిల్లాలో జనవరి 31 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాస ఉత్సవాల ఏర్పాటుకు రోడ్డు అండ్ బిల్డింగ్స్ అధికారి నిర్దేశించిన ఆయా శాఖల అధికారులు వారు చేయవలసిన విధివిధానాలను రూపొందించిన యాక్షన్ ప్లాన్ తయారు చేసి, కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు మరణాలలో 75% నుండి 80% డ్రైవర్ల తప్పిదాల వల్ల సంభవిస్తాయని పేర్కొన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం మరియు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నియంత్రించడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి రవీందర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జైపాల్ రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఈఈ జితేందర్ రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హెవీ వెహికల్ నడిపే డ్రైవర్లు అప్రమత్తంగా నడపాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**








హనుమకొండ/జనవరి 9,(జర్నలిస్ట్ వార్త): హెవీ వెహికల్ నడిపే డ్రైవర్లు తమ వాహనాలను అప్రమత్తంగా నడపాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ ములుగు రోడ్డు పరిధిలోని ఆర్టీసీ శిక్షణ కళాశాలలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం, లైట్, హెవీ మోటర్ డ్రైవింగ్ శిక్షణ ముగింపు, ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ నుండి ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని అభినందించారు. హెవీ వెహికల్ నడపడం మామూలు విషయం కాదని, చాలా జాగ్రత్తగా నడపాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. డ్రైవింగ్ లో నైపుణ్యాలను గురించి శిక్షణలో తెలుసుకున్నారని అన్నారు. అర్బన్ ప్రాంతంలో ఉన్న జిల్లాకు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలన్నారు. శిక్షణ పొంది ధ్రువీకరణ పత్రాలు పొందిన వారు టీ ప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు రాయితీ వస్తుందని, జిల్లా స్థాయి కమిటీలో సబ్సిడీని అప్రూవ్ చేస్తుంటామన్నారు. శిక్షణ పొందిన వారు వెహికల్ లోన్ తీసుకునేందుకు కన్సిడర్ చేస్తామన్నారు. జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో వచ్చే వారంలో జాబ్ మేళాను కృషి చేస్తామన్నారు. రోడ్డు సేఫ్టీ అనేది ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ నెలలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. డ్రైవింగ్ లో శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువపత్రాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ జిఎం ఆనంద్, రవాణా శాఖ డీటీసీ శ్రీనివాస్, ఆర్టీసీ డైరెక్టర్ ట్రైనింగ్ సుధా పరిమళ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఆర్టీసీ ఐటిఐ ప్రిన్సిపల్ అర్పిత, ఇతర అధికారులతో పాటు శిక్షణ పొందిన డ్రైవర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





హనుమకొండ/జనవరి 9,(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గెజిటెడ్ ఆఫీసర్స్ ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో అన్ని ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో గెజిటెడ్ అధికారులు కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. గెజిటెడ్ అధికారులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తానని, గెజిటెడ్ అధికారుల సంఘ భవన నిర్మాణం కోసం కావలసిన స్థలాన్ని కేటాయించేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్ మోహన్ రావు, జిల్లా అధ్యక్షులు దాసరి మురలీధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి పెరుమాండ్ల రాజేష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోల రాజేష్, శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, మాధవరెడ్డి, పెద్ది ఆంజనేయులు, శ్రీనివాసరావు, సంతోష్, సతీష్ రెడ్డి, శేషగిరి, యాజ్డాని, విక్రమ్, వినయ్, సాయిరాజ్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**

హనుమకొండ/జనవరి 9,(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లో వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై గురువారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లో పలు అభివృద్ధి పనులు, వాటి పురోగతి, తదితర వివరాలను సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఎల్కుతుర్తి జంక్షన్ లో రెండువైపులా లెవె లింగ్ త్వరగా పూర్తి పూర్తిచేయాలి, వంగరలోని పీవీ విజ్ఞాన కేంద్రం లోని పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి పనులు అన్ని ప్రారంభమయ్యాయని అధికారులు కలెక్టర్ కు వివరించారు. పంచాయతీ రాజ్ శాఖ వారి పనులు ఏమైనా మిగిలి ఉంటే వాటిని కూడా త్వరగా పూర్తి చేయాలని, పాఠశాలల ఆధునీకరణలో భాగంగా చేపట్టిన పనులు అన్నీ పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు. నియోజకవర్గంలో ఏ శాఖలోనైనా పనులు మిగిలి ఉంటే వాటిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్డీవో మేన శ్రీను, సీపీవో సత్యనారాయణ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, టీజీఈడబ్ల్యూఐడీసీ డీఈ రవీందర్, కుడా ఈఈ భీం రావు, తహశీల్దార్లు ప్రవీణ్ కుమార్, జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతరాత్ర అధికారులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనర్ కి మల్లన్న బ్రహ్మోత్సవాల ఆహ్వానం

**- దేవాలయ కార్య నిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు**



వరంగల్/జనవరి 9,(జర్నలిస్ట్ వార్త): ఐనవోలు మల్లన్న స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించబోయే బ్రహ్మోత్సవాలకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కి గురువారం దేవాలయ కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సానుకూలంగా స్పందించి, మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాలకు తప్పనిసరిగా హాజరుకానున్నట్లు హామీ ఇచ్చారని ఈవో తెలిపారు. వారి వెంట దేవాలయ అర్చకులు నందనం భాను ప్రసాద్, పాతర్లపాటి నరేష్ శర్మ తదితరులు ఉన్నారు.

## ఆదాయం పన్ను నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలి

**- హనుమకొండ ఆదాయపన్ను అధికారి సి. మహేందర్ బాబు**






హనుమకొండ/జనవరి 9,(జర్నలిస్ట్ వార్త): ఆదాయం పన్ను నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, రికవరీలు, మినహాయింపులకు సంబంధించి సమాచారాన్ని సవివరంగా అమలు జరిగేలా చూడాల్సిన బాధ్యత డి.డి.ఓ లపై ఉంటుందని హనుమకొండ ఆదాయపన్ను అధికారి సి. మహేందర్ బాబు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్ తో కలిసి డీడీవోలకు, ఉద్యోగులకు ఆదాయపన్ను రిటర్న్స్ దాఖలుపై ఆదాయపన్ను అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాయపన్ను అధికారి మాట్లాడుతూ ప్రభుత్వానికి ఆదాయపన్ను ముఖ్య ఆదాయ వనరులని, ఆదాయపన్ను క్రింద వసూలయ్యే ప్రతి పైసా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కొరకు ఖర్చవుతుందన్నారు. త్రైమాసిక టీడీఎస్ దాఖలు తప్పనిసరి అని ఆయన అన్నారు. వేతన ఆదాయం కొరకు ఫారం 24క్యూ, వేతనేతర ఆదాయం కొరకు ఫారం 26క్యూలో టీడీఎస్ లు సమర్పించాలన్నారు. డీడీవోలు క్రెడెన్షియల్ ను రహస్యంగా ఉంచాలని, ఎవ్వరికీ షేర్ చేయవద్దని ఆయన తెలిపారు. బోగస్ పత్రాలతో ఆదాయపన్ను ఎగవేతదారులపై ప్రాసిక్యూషన్ తో పాటు, పెనాల్టీ అధిక మొత్తంలో ఉంటుందని, కఠిన చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఆదాయపన్ను రిటర్న్ ఫారం ఐటీఆర్ -1 జూలై 31లోగా ఫైల్ చేయాలన్నారు. కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డీడీవోలకు ఆదాయపన్ను కు సంబంధించి రిటర్న్స్, త్రైమాసిక, వార్షిక రిటర్న్స్ ఎప్పుడు సమర్పించాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం డీడీవోలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదాయ పన్ను అధికారులు, అసిస్టెంట్ ట్రెజరీ అధికారి అన్వర్ హుస్సేన్, ఐటి ఇన్స్పెక్టర్ అవినాష్, టి.రాజు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ కళా తోరణం శిథిలావస్థలో ఉంది

**- అనివార్య సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్త చర్యలు**

**- రాకపోకలు నిలిపివేసింది పురావత్తు శాఖ అధికారులు**

**- మల్లన్న దేవాలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు**



ఐనవోలు/జనవరి 9,(జర్నలిస్ట్ వార్త): మల్లన్న స్వామి దేవాలయానికి చెందిన దక్షిణ ద్వారం కాకతీయ కళాతోరణం శిధిలావస్థలో ఉందని ఆలయ కార్య నిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు. కళాతోరణం వద్ద ప్రమాదకర పరిస్థితి చోటు చేసుకుందని గుర్తించిన పురావత్తు శాఖ అధికారులు రాకపోకలు నిలిపివేశారు తప్ప తమకేమీ సంబంధం లేదని వివరించారు. ఇతరత్రా వాహనాలు అక్కడ నుంచి ప్రయాణిస్తే ఏదైనా అనివార్య కారణాలవల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారని తెలిపారు. రాకపోకలకు అడ్డుగా అమర్చిన పరికరాలతో దేవాలయ నిర్వాహకులకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. అక్కడ చోటు చేసుకున్న ప్రమాదంపై స్థానిక ప్రజలకు అవగాహన లేకపోవడంతో ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. ఒక్కసారి కళాతోరణం పరిస్థితి ఆరోపించేవారు గమనించి చూస్తే అసలు నిజం తెలుస్తుందని వివరించారు.

## నందనం సొసైటీ పాలకవర్గ సమావేశం

**- పాల్గొన్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**



ఐనవోలు/జనవరి 9,(జర్నలిస్ట్ వార్త): నందనం (ఎఫ్.ఎస్.సీ.ఎస్) కార్యాలయంలో గురువారం నందనం రైతు సేవా సహకార సంఘం పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆర్థిక లావాదేవీలు, కర్షక మిత్ర, కొత్త పంట ఋణాలు, బంగారం రుణాలు, రైతు రుణ మాఫీపై, ధాన్యం కొనుగోలు కేంద్రాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు, డైరెక్టర్లు రాజు, బాబు, చిరంజీవి, రామచందర్, సంపత్ రావు, బుచ్చిరెడ్డి, సీఈఓ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టం తో కాకుండా ఇష్టంగా చదవాలి




రాయపర్తి/ జనవరి 09(జర్నలిస్ట్ వార్త):
విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని లయన్స్ క్లబ్ ప్రతినిధి గారే నర్సయ్య అన్నారు.గురువారం మండలంలోని మైలారం గ్రామం లోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ వర్ధన్నపేట ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు మరింత మేధస్సును అందించేందుకు జిల్లా క్లబ్ నుండి మాకు లయన్ పుట్ట హరి కిషన్ రెడ్డి సహకారంతో స్టడీ మెటీరియల్ అందించడం జరిగిందని అన్నారు.పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ మెటీరియల్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, క్లబ్ నాయకులు అల్లాడి సతీష్,ఎండీ నయీమ్,వేణు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల లో అల్పాహారం ఏర్పాటు



కల్లూరు/జనవరి09(జర్నలిస్ట్ వార్త): కల్లూరు మండలం చిన్నకోరుకొండి జడ్.పి.హెచ్. యస్ పాఠశాలలో గురువారం టెన్త్ క్లాస్ చదువు తున్న 43 మంది విద్యార్థి ని విద్యార్థుల కు మధిర మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ స్వర్గీయ కట్టా వెంకటనరసయ్య జ్ఞాపకార్థం నెల రోజుల పాటు పదవ తరగతి ఫైనల్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అవుతున్నటువంటి మంది విద్యార్థుల కు నెల రోజులకు అల్పాహార విందుకు అవసరం అయిన సరుకులును మాజీ ఎమ్మెల్యే కుమారులు కల్లూరు మండలం మాజీ జడ్పీటీసీ సభ్యులు కట్టా అజయ్ బాబు, వారి కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు,మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ కట్టా వెంకట నర్సయ్య అభిమానూలు , అజయ్ బాబు తదితరులు ఉన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు





తల్లాడ/జనవరి09(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామపంచాయతీలో 24.55 లక్షల అంతర్గత సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన క్యాటిల్ షెడ్డు కి భూమి పూజ చేశారు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ విజయకుమార్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాప సుధాకర్, వైరా మార్కెట్ మాజీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి రాయల రాము ,అనిల్ ,కిరణ్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.

# నూతన అంగన్వాడీ భవనం ప్రారంభం
## -సత్తుపల్లి ఎమ్మెల్యే



కల్లూరు/జనవరి09(జర్నలిస్ట్ వార్త): మండలం పరిధిలో పుల్లయ్య బంజర్ గ్రామం లో నూతన అంగన్వాడీ భవనాని గురువారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు.అనంతరం పుల్లయ్య బంజర్, కప్పలబంధం, పడమర లోకారం, తూర్పు లోకారం, రాళ్ళ బంజర్, బత్తుల పల్లి గ్రామాల లబ్ధిదారులకు సియం. ఆర్.ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, కల్లూరు మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు,కల్లూరు మండలం,కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతు సోదరులు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ



రాయపర్తి/జనవరి 09(జర్నలిస్ట్ వార్త):
మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు,తెలంగాణ ఉద్యమ కారులు కర్ర రవీందర్ రెడ్డి తల్లి కర్ర అమృతమ్మ, వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు షేక్ నానాసాహెబ్, ఏకే తండాకు చెందిన బిఆర్ఎస్ నాయకులు మూడు చక్రు అనారోగ్యాలతో మరణించగా గురువారం మృతుల కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్,బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, తదితరులు పాల్గొన్నారు.

# మృతులకుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్



బోథ్ /జనవరి09(జర్నలిస్ట్ వార్త): బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆకుల రాజేందర్ అమ్మ బీఅర్ఎస్ కనూగుట్ట గ్రామ అధ్యక్షులు లక్ష్మన్ నాన్నమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని గురువారం మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరి వెంట .బోడ్డు శ్రీనివాస్,అల్లకొండప్రశాంత్ ,మాజీ సర్పంచ్ కుమ్మరి రమణ,కొల శ్రీకాంత్,గంగమళ్ళు, మునిగేలా రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# నూతన షాప్ ప్రారంభం



బోథ్ /జనవరి09(జర్నలిస్ట్ వార్త): నేరడిగొండ మండల కేంద్రం లోని దేవి ఈవెంట్స్ నూతన షాప్ ని గురువారం ఏలేటి అశ్విన్ రెడ్డి ప్రారంభించారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ లింబాజీ,యూత్ కాంగ్రెస్ బోథ్ వైస్ ప్రెసిడెంట్ గుడాల అనీష్, మరియు నాయకులు తజముల్,శ్రీకాంత్ రెడ్డి,ప్రవీణ్ మరియు యువకులు తదితరులు ఉన్నారు.

# దమ్ముంటే లైడిటెక్టర్ పరీక్ష పెట్టు:కెటిఆర్






జనవరి09(జర్నలిస్ట్ వార్త):
ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో దమ్ముంటే లైడిటెక్టర్ పరీక్ష పెట్టాలని సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ సవాల్ విసిరారు.సిఎంకు ఉన్న అవగాహన, ఆయనకు ఉన్న పరిమితమైన జ్ఞానంతో ఇందులో ఏదో కుంభకోణం జరిగింది అని అనుకుంటున్నారని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కెటిఆర్ వ్యాఖ్యానించారు. తాను ఎక్కడైనా చర్చకు సిద్ధమని తెలిపారు. ఓపెన్ లైవ్ కెమెరాలు ముందు లై డిటెక్టర్ పెట్టి ఇద్దరం మాట్లాడుదామని%ా% ఎవరు దొంగనో.. ఎవరు దొరనో.. రాష్ట్ర ప్రజలు, దేశ ప్రజలు చూస్తారని పేర్కొన్నారు.పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగనే కనబడ్డట్టు.. రేవంత్ రెడ్డి లాంటి దొంగకు అన్నింట్లో కూడా దొంగతనం జరుగుతది.. అన్నింట్లో పైసలు తింటరనే దిక్కుమాలిన ఆలోచన ఉండొచ్చు కానీ.. తాను ఒక్క పైసా అవినీతి చేయలేదని చెప్పారు.ఈ దొంగ కేసులు, లొట్టపీస్ కేసులు నిలవవు అని పేర్కొన్నారు.ఎసిబి అధికారులు పాడిందే పాటరా అన్నట్లుగా అడిగిందే అడిగారని అన్నారు. వాళ్లు ఎప్పుడు రమ్మంటే అప్పుడు వెళ్తానని చెప్పారు. మళ్లీ విచారణకు రావాలని ఎసిబి అధికారులు చెప్పలేదని తెలిపారు.

# అంత్యక్రియలకు హాజరైన ఆడే గజేందర్



బోథ్ /జనవరి09(జర్నలిస్ట్ వార్త): బజార్ హత్నూర్ మండలం లోని గిన్నూరు గ్రామం లో ఒకే వీధి కి చెందిన ముగ్గురూ బుధవారం జరిగినా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తో గురువారం బోథ్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ వారి ఇరువురి కుటుంబాలను పరమర్శించి మరణించిన వాళ్ల అంత్యక్రియల్లో పాల్గోని వారి కుటుంబాలను ఓదార్చి బౌతికకాయలకు నివాళు లు అర్పించారు.ఈ సందర్బంగా వారి వెంట నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నాగపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం
## -బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్





బోథ్ /జనవరి09(జర్నలిస్ట్ వార్త): నాగపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానాని బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ అన్నారు. గురువారం మండలంలోని నాగపూర్ గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆ గ్రామంలో పర్యటించి గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే గ్రామంలో సిసి రోడ్లు, మురుగునీటి నిర్వహణకు డ్రైన్లు, నీటి వసతి కోసం బోరుబావుల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. హనుమాన్ మందిరాన్ని జగదాంబ దేవి ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.జిల్లా ఇన్చార్జ్ మంత్రి దృష్టికి గతంలో సమస్య తీసుకు వెళ్ళగానే నూతన గ్రామ పంచాయతీకి అనుమతులు ఇచ్చిందని, త్వరలోనే గ్రామానికి సంబంధించిన రోడ్డుకు బీటీవేయిస్తామని గ్రామంలో ఉన్న పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలు పెంచే విధంగా ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యాభ్యాసం చేయించాలని ఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశీరాం మాజీ ఉపసర్పంచ్ బలిరాం రాజేష్ గ్రామ పటేల్ నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దాతలను సన్మానించిన ఆలయ చైర్మన్







తల్లాడ/జనవరి 09(జర్నలిస్టు వార్త): తల్లాడ మండలంలోని కలకొడిమ గ్రామంలో కలకొడిమేశ్వర రామాలయంలో నవగ్రహాల నిర్మాణానికి గురువారం దాతలు వితరణ అందించారు. కుర్నవల్లి గ్రామానికి చెందిన శీలం రాఘవరెడ్డి, వాణి దంపతుల కుమార్తె ప్రముఖ ఎన్నారై భావన 30వేలు వితరణ అందించారు. ఈ నగదును ఆలయ కమిటీ చైర్మన్ దిరిశాల దాసురావు, తల్లాడ మాజీ జడ్పిటిసి దిరిశాల ప్రమీల దంపతులకు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ దాసురావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం ముందుకొచ్చిన దాతలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో ఆలయం అభివృద్ధి కోసం దాతలు ముందుకొచ్చి విరాళాలు అందించాలని కోరారు. అనంతరం దాతలను ఆయన శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దిరిశాల చిన్న నరసింహారావు, చింతనిప్పు భద్రయ్య, షేక్ హుస్సేన్, దిరిశాల వెంకటయ్య, వడ్డే కృష్ణవేణి, చెరుకుమల్లి పుష్పావతి, వడ్డే వెంకటయ్య, యలుగోటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహా ఏర్పాటుకై మంత్రి తుమ్మల భూమి పూజ





తల్లాడ/జనవరి09(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రీస్తు శేషులు జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహానికి భూమి పూజ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్. శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, జక్కంపూడి కిషోర్, జక్కంపూడి చంద్రశేఖర రావు,సామినేని రామప్పరావు ,,దీవెల కృష్ణయ్య , కొత్త వెంకటగిరి మాజీ సర్పంచ్ దిరిశాల సత్యనారాయణ, దుండేటి వీరారెడ్డి, , బుద్ధిసాగర్ ,కృష్ణారెడ్డి, వేముల గోవిందు, అనిల్, మారెళ్ళ మల్లికార్జునరావు, వెల్లంకి వెంకటేశ్వర్లు,జోసెఫ్, , నర పోగు రమేష్ బాబు, నార పోగు ప్రసాద్ బాబు, బిగ్ నాగుల మేరా, ఇనపనూరి విశ్వేశ్వరరావు, ఇంజన్ నరసరావు ,శారద బాబు, జక్కంపూడి యూత్ సంఘం నారపోగు ప్రసాద్, ప్రభాకర్ ,పుల్లారావు, సుధాకర్, నాగరాజు, కుటుంబరావు, సురేష్ నరేష్, మహేష్, సీతయ్య, సులేమాన్, నాయకులు, కార్యకర్తలు, జక్కంపూడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు కుటుంబానికి
# ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ పరామర్శ

భూపాలపల్లి/జనవరి 9,(జర్నలిస్ట్ వార్త):

గత 30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నేత మచ్చ సోమయ్య ఆలియాస్ సమ్మయ్య కుటుంబాన్ని గురువారం జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామానికి చెందిన అజ్ఞాత మావోయిస్టు, మచ్చ సోమయ్య నివాసానికి వెళ్లి ఆయన భార్య సుగుణమ్మతో పాటు కుటుంబ సభ్యులకు దుప్పట్లు, మెడికల్ కిట్, నిత్యవసర వస్తువులు, సరుకులను ఎస్పి అందజేశారు. అనంతరం అజ్ఞాత మావోయిస్టు కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి, వారి జీవనోపాధి, కుటుంబ పరిస్థితి, వారి పిల్లల పరిస్థితి,



ఆరోగ్య పరిస్థితితులను అడిగి తెలుసుకున్నారు. సోమయ్య కుటుంబ సభ్యులకు ఏలాంటి సమస్యలు ఎదురైన అవసరమైన వైద్య చికిత్సలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ మచ్చ సోమయ్య ఆలియాస్ సమ్మయ్య అడవిని విడిచిపెట్టి జనంలోకి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పోలీసుల నిఘా పటిష్ఠంగా ఉందన్నారు. ఇప్పటికే తెలంగాణకు చెందిన అనేక మంది మావోయిస్టులు ఎన్కౌంటర్ లలో హతమయ్యారని పేర్కొన్నారు. అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పుకొచ్చారు. సోమయ్య ఆయుధాలు వదిలిపెట్టి జనజీవన స్రవంతిలో కలిస్తే, ఆయనపై ఉన్న రివార్డ్, ప్రభుత్వం నుంచి అనేక ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఎస్పి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్పి ఏ. సంపత్ రావు, సిఐ నరేష్ కుమార్, ఎస్సైలు సుధాకర్, రమేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కోడి పంద్యాలు నిర్వహింస్తే కఠిన చర్యలు తప్పవు

### -సత్తుపల్లి ఇన్స్పెక్టర్ కరణ్




సత్తుపల్లి/జనవరి 9(జర్నలిస్ట్ వార్త): సంక్రాంతి పండుగ రానున్న నేపథ్యంలో కోడి పంధ్యాలను నిర్వహింస్తే కఠిన చర్యలు తప్పవని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ కరణ్ అన్నారు. గురువారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కోడిపందేలను నియంత్రించేందుకు సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పేకాటరాయుళ్లు, కోడిపందెం కేసుల్లో ఉన్న పాత నిందితులను, కోడి కత్తులను తయారు చేసే, కోడి కత్తులు కట్టేవారిని మొత్తం 114 మందిని మెజిసేట్ ఎదుట హాజరపరిచి బైండోవర్ చేసినట్లు సత్తుపల్లి పట్టణం సీఐ కిరణ్ తెలిపారు. బుధవారం 54 మందిని గురువారం 63 మందిని సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సంక్రాంతి పండుగను ఉద్దేశించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కోడిపందేల నిర్వహించకుండా మండల, గ్రామస్థాయిలో నిఘా ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బంధీగా ప్రణాళికలు రూపొందించి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందేలు, జూదం నిర్వహణకు తోటలు, భూములు, గెస్ట్ హౌస్ లు ఇచ్చి ప్రోత్సహించే వారిపై కూడా కేసులు నమోదు చెస్తామని హెచ్చరించారు..

# ఆలయ సమీపంలో త్రాగునీటి సౌకర్యం

**- నూతనంగా వివిపి క్యూలైన్లు ఏర్పాటు - కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు**






ఐనవోలు/జనవరి 9,(జర్నలిస్ట్ వార్త): ఐనవోలు మల్లన్న దేవాలయ సమీపంలో జాతర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యం కోసం ఆలయ ప్రాంగణంలో ఆరు చోట్ల నీటి కుళాయిల నిర్మాణం పూర్తి చేశారు. ఫిట్టింగ్ చేసిన నల్లాల ద్వారా త్రాగునీటిని సరఫరా చేస్తున్నారు. దక్షిణ ద్వారం వైపు విఐపి దర్శనానికి క్యూలైన్లు సిద్ధం చేశారు. ఉప దేవాలయమైన రేణుక ఎల్లమ్మ దేవాలయానికి భక్తుల సౌకర్యార్థం నూతనంగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. గతంలో ఎల్లమ్మ దేవాలయానికి మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చే భక్తులు బోనాలతో దేవాలయం వద్దకు గుంపులు గుంపులుగా వెళ్లేవారు. అలాంటి పరిస్థితిని గమనించి ఆలయ నిర్వహకులు పకడ్బందీగా క్యూలైన్లు సిద్ధం చేశారు. దూర ప్రాంతాల నుంచి మల్లన్న ఆలయాన్ని సందర్శించే భక్తుల కోసం ఈ సంవత్సరం నూతన ప్రయత్నాలు కొనసాగించారు. క్యూలైన్లలో వెళ్లే భక్తులకు మలవిసర్జన చేయడానికి వీలుగా అండర్ గ్రౌండ్ ఆధారంగా అక్కడక్కడ మూత్రశాలలు ఏర్పాటు చేస్తున్నారు. అదే క్యూలైన్లలో దాహం తీర్చుకోవడానికి త్రాగునీటి సౌకర్యం కల్పించే విధంగా నల్లా ట్యాపులు ఏర్పాటు చేశారు. క్యూలైన్ ద్వారా దర్శనానికి వెళ్లే భక్తులకు సౌకర్యాలు ఈసారే కల్పించారు.

**జాతర ఏర్పాట్లు దాదాపుగా పూర్తికావొచ్చాయి**

జాతర ఏర్పాట్లపై దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం ఐనవోలు మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జాతర ఏర్పాట్లు దాదాపుగా పూర్తి కావచ్చాయని తెలిపారు. ఈసారి భక్తుల కోసం నూతన సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్రాగునీటి సమస్య తలెత్తకుండా నీటి కుళాయిలు ఏర్పాటు చేసి, దేవాలయావరణంలో విద్యుత్ దీపాల ఏర్పాటుకై నూతనంగా విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆదేశానుసారం విఐపి దర్శనానికి పకడ్బందీగా క్యూ లైన్ సిద్ధం చేసినట్లు తెలిపారు. నూతన ఏర్పాట్లలో భాగంగా ఎల్లమ్మ దేవాలయానికి క్యూలైన్లు సిద్ధం చేయడంతో పాటు మల్లన్న దర్శనానికి వెళ్లే భక్తులకు క్యూలైన్లలో వివిధ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఇలాంటి అనివార్య సంఘటనలు చోటు చేసుకోకుండా దేవాలయ పరిసర ప్రాంతాన్ని గుర్తించే విధంగా సీసీ కెమెరాలు అమర్చడం జరిగిందన్నారు. మల్లన్న దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, అన్ని వసతులను కల్పించి, స్వామివారిని దర్శించుకునేందుకు సర్వం సిద్ధం చేశామని వివరించారు. వారి వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం వాటర్ ట్యాంక్ నిర్మాణం

### - వాటర్ ట్యాంక్ ప్రారంభించిన ఆలయ చైర్మన్ యాదండ్ల రాజయ్య




భూపాలపల్లి/జనవరి 9,(జర్నలిస్ట్ వార్త): చిట్యాల మండలం నైన్ పాక గ్రామంలోని నాపాక దేవాలయానికి జమ్మికుంట గ్రామానికి చెందిన క్లబ్ జిల్లా ఇన్చార్జి గంప సురేందర్ తన సొంత నిధులతో వాటర్ ట్యాంక్ నిర్మించారు. గురువారం ఆలయ చైర్మన్ యాదండ్ల రాజయ్య చేతుల మీదుగా వాటర్ ట్యాంక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ రామలింగేశ్వర చిట్యాల ఆధ్వర్యంలో సురేందర్ తన తండ్రి గంప కేదారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు దేవాలయానికి వచ్చే భక్తులకు త్రాగునీరు సౌకర్యం కల్పించడానికి వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షులు చిన్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నగునూరి వెంకటేశ్వర్లు, జోన్ చైర్మన్ కొమురవెల్లి సంతోష్, రీజయన్ సెక్రెటరీ నూక కృష్ణ, క్లబ్ సభ్యులు చిన్నాల రమేష్, యంసాని శ్రీనివాస్, కొమురవెల్లి నారాయణ, కొమురవెల్లి రాజు, నూక వీరన్న, నూక రాజు, చిన్నాల వెంకటేశ్వర్లు, చిన్నాల సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇక రంచన్ గా జీతాలు

**పంచాయతీ ఉద్యోగుల జీతాల చెల్లింపుపైస్పష్టమైన విధానాన్ని అనుసరించాలి**

**గ్రామాలకు కేటాయించే కేంద్ర నిధులుపంచాయతీల అభివృద్ధికే వినియోగించాలి**

**ఉపాధిహామీ బిల్లులను వెంటనే చెల్లించాలి**

**సమీక్షా సమావేశంలో అధికారులకుముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం**



హైదరాబాద్ జనవరి09(జర్నలిస్ట్ వార్త):: రాష్ట్రంలోని గ్రా మ పంచాయతీలలో పని చేస్తున్న ఉద్యోగుల జీ తాలను ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఇకపై నె ల నెలా చెల్లించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో 92,351 మంది ఉద్యోగులు పని చేస్తున్నారని, వారికి ప్రతి నెలా రూ. 116 కోట్లు జీతాలు చెల్లించాల్సి ఉందని, వారికి జీతాల చెల్లింపులో ఆలస్యం కాకుండా స్పష్టమైన విధానం అనుసరించాలని పంచాయతీరాజ్, ఆర్థిక శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రీన్‌చానల్ లో వారికి జీతాలు చెల్లించాలన్నారు. గురువా రం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మాజీ మంత్రి జానారెడ్డి, మంత్రులు సీతక్క,కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాం తి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం బిల్లులను తొందరగా చెల్లించాలని ము ఖ్యమంత్రి ఆదేశించారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి దాదాపు 1.26 లక్షల ఉపాధి పనులు జరిగాయని వాటికి సంబంధించిన మొత్తం బిల్లులను చెల్లించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కేంద్రం నుంచి పంచాయతీలకు విడుదల అయ్యే నిధు లు ఎప్పటికప్పుడు గ్రామా ల అభివృద్ధికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ, ప్ర ధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకాల ద్వారా కేంద్రం నుంచి రావాల్సిన నిధులను ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు రాబట్టుకోవాలని సిఎం అధికారులను అప్రమత్తం చేశారు.

## ఇస్రో స్పేడెక్స్ మిషన్‌లో వ్యోమనౌకల అనుసంధాన ప్రక్రియ మళ్లీ వాయిదా



న్యూఢిల్లీజనవరి09 (జర్నలిస్ట్ వార్త):భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో వ్యోమనౌకల అనుసంధాన ప్రక్రియ మళ్లీ వాయిదాపడింది. ఇస్రో ఇటీవల రీషెడ్యూల్ చేసిన ప్రణాళిక ప్రకారం.. ఈ ప్రక్రియ ఇవాళ ఉదయం 8 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే ఉపగ్రహాల మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో అనుసంధాన ప్రక్రియను మరోసారి వాయిదా వేసినట్లు ఇస్రో ప్రకటించింది. ఇస్రో రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 500 నుంచి 225 మీటర్లకు తగ్గించేందుకు ఓ ప్రయోగం నిర్వహించింది. అయినా రెండు శాటిలైట్స్ మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో మరోసారి స్పేడెక్స్ డాకింగ్‌ను వాయిదా వేసింది. ఈ విషయాన్ని ఇస్రో తన సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ ఎక్స్ ద్వారా వెల్లడించింది. ప్రస్తుతం రెండు ఉపగ్రహాలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. అయితే ఈ డాకింగ్?ప్రక్రియ రీషెడ్యూల్ తేదీని మాత్రం ప్రకటించలేదు. మొదట స్పేడెక్స్ మిషన్‌లో డాకింగ్ ప్రక్రియను జనవరి 7న నిర్వహించేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే మిషన్‌లో కొన్ని సాంకేతిక అవరోధాలు తలెత్తడంతో జనవరి 9వ తేదీకి రీషెడ్యూల్ చేసింది. ఇవాళ కూడా డాకింగ్ సాధ్యపడకపోవడంతో మరోసారి రీషెడ్యూల్ చేయాల్సి వచ్చింది. కాగా ఇస్రో 2024 డిసెంబర్ 30న రాత్రి 10:00:15 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) ప్రయోగాన్ని చేపట్టింది.

# సంక్రాంతి పండుగకు
## సొంతళ్లూకు పయనమవుతున్న ప్రజలు...
### బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిట



జనవరి09(జర్నలిస్ట్ వార్త):

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి నెలకొంది. విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వడంతో, ప్రజలు సొంతూళ్లకు పయనమవుతున్నారు. హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి తెలుగు వారు కుటుంబాలతో సొంతూళ్లకు బయల్దేరారు. ఈ నేపథ్యంలో, ఏపీలోని బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. విజయవాడలోనూ ఇవే దృశ్యాలు కనిపించాయి. నగరంలోని నెహ్రూ బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ లో విపరీతమైన రద్దీ నెలకొంది. ముఖ్యంగా, హైదరాబాద్ నుంచి విజయవాడకు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. కోస్తా జిల్లాలకు, ఉత్తరాంధ్రకు వెళ్లేవారు ఎక్కువమంది ఉండడంతో అధికారులు విజయవాడ నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించారు. విజయవాడ నుంచి పలు ప్రాంతాలకు 114 అదనపు బస్సు సర్వీసులు ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ఎలాంటి అదనపు చార్జీలు ఉండవని అధికారులు తెలిపారు. అటు, ప్రయాణికుల తాకిడితో రైల్వే శాఖ కూడా ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది.

## రెస్టారెంట్లలో మిగిలిపోయిన ఆహారం పేదలకు...
## స్విగ్గీ ప్రత్యేక కార్యక్రమం




న్యూఢిల్లీజనవరి09(జర్నలిస్ట్ వార్త): ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ సామాజిక బాధ్యతతో చేపడతున్న కార్యక్రమం పేరు... స్విగ్గీ సర్వ్. రెస్టారెంట్లలో నిత్యం ఎంతో ఆహారం మిగిలిపోతుంటుంది. అలా మిగిలిపోయిన ఆహారం వృథా కాకుండా... పేదలకు అందించాలన్న సదుద్దేశంతో స్విగ్గీ నేడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం కోసం స్విగ్గీ... రాబిన్ హుడ్ ఆర్మీ అనే సామాజిక సేవా సంస్థతో చేతులు కలిపింది. దీనిపై స్విగ్గీ సీఈవో రోహిత్ కపూర్ స్పందించారు. స్విగ్గీ సర్వ్ కార్యక్రమాన్ని దేశంలోని 33 నగరాల్లో చేపడుతున్నామని చెప్పారు. దీన్ని మరిన్ని నగరాలకు విస్తరిస్తామని తెలిపారు. తమ కార్యాచరణ వల్ల ఆహారం వృథా అవడం అనే సమస్యే ఉండదని, అటు పేదలకు కూడా ప్రయోజనం కలుగుతుందని అన్నారు.